పోలీస్ ప్రజావాణికి 14 ఫిర్యాదులు

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నాగర్కర్నూల్, సెప్టెంబర్ 23 : నాగర్కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా 14 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ నేరుగా ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. పరిష్కారానికి ఆయాప్రాంతాల పోలీస్ అధికారులను ఆదేశించారు. పోలీస్ ప్రజావాణి ద్వారా వస్తున్న ఫిర్యాదులను వెనువెంటనే పరిష్కరించాలని సూచించారు. సోమవారం వచ్చిన ఫిర్యాదుల్లో న్యాయం చేయాలంటూ ఐదు ఫిర్యాదులు, భూమి పంచాయతీ విషయమై 8 ఫిర్యాదులు, భార్య భర్తల పంచాయతీ సంబంధిన ఒక ఫిర్యాదు అందాయి.

డప్పు కళాకారుల సమస్యలు పరిష్కరించాలి

తాసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న డప్పు కళాకారులు

తిమ్మాజిపేట, సెప్టెంబర్ 23 : డప్పు కళాకారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో కళాకారులు డప్పుల మోతతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాసీల్దార్ వినతిపత్రం అందించారు. గ్రామాల్లో చాటింపు వేసే డప్పు కళాకారులను గ్రామ పంచాయతీ ఉద్యోగులుగా గుర్తించాలని, 50ఏండ్లలోపు వారికి రూ.8వేలు జీవనభృతి ఇవ్వాలని, 50ఏండ్లు పైబడిన వారికి అసరా పింఛన్లు ఇవ్వాలని, డబుల్‌బెడ్రూంలు కేటాయించాలని, పిల్లలకు మెరుగైన విద్యా, వైద్య సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, బీమా సౌకర్యం కల్పించాలని, 3ఎకరాల భూమి ఇవ్వాలని, ఉచితబస్‌పాస్ సౌకర్యం కల్పించాలని, లెదర్ కంపెనీలకు ఇచ్చే రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రామస్వామి, మనోహర్,రాజు, శంకర్, నర్సింహులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ

వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేస్తున్న పవన్‌నాయక్

ఊర్కొండ, సెప్టెంబర్ 23 : మండలంలోని రాచాలపల్లి పరిధిలోని కాల్యాతాండాకు చెందిన పవన్‌నాయక్, ప్రశాంత్‌నాయక్ సోమవారం పలు వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. తన తండ్రి జ్ఞాపకార్థం హెల్మెట్లు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు జనార్దన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గిరినాయక్, శ్రీను, ఏఎస్సై నర్సింహులు, ఆంజనేయులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలి

కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న గ్రామ పంచాయతీ కార్మికులు

నాగర్కర్నూల్, సెప్టెంబర్ 23 : రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని జీవో నెంబర్ 51సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామ పంచాయతీ కార్మికులకు ఐడెంటి కార్డులు ఇవ్వాలని ప్రధాన డిమాండ్లతో సోమవారం జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం పంచాయతీ కార్మికుల వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మ మహేశ్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వడంలో విఫలమైందన్నారు. పెండింగ్ వేతనాలు వెంటనే రిలీజ్‌చేసి రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని, జీవో 51ను సవరించి కారో బార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, అందరినీ పర్మినెంట్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, మరణించిన సిబ్బంది కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని పలు డిమాండ్లతో కూడిన వినతిని డీపీవోకు అందజేశారు.

కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, యూనియన్ జిల్లా కార్యదర్శి మల్లేష్, ఉపాధ్యక్షులు రామకృష్ణ, వెంకట్‌రెడ్డి, తిరుపతయ్య, వెంకటస్వామి, బాలస్వామి, కృష్ణయ్య, వెంకటయ్య, మాసయ్య, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం

వంగూరు, సెప్టెంబర్ 23 : పోషకాహారం తోనేఆరోగ్యం లభిస్తుందని హెల్త్ సూపర్ వైజర్ రోజమ్మ అన్నారు. మండలంలోని డిండిచింతపల్లి, వెంకటాపూర్ అంగన్‌వాడీల్లో సోమవారం పోషణ్ అభియాన్ మాసోత్సవం నిర్వహించారు. బాలింతలు, గర్భిణులకు పోషకాహారంతో కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శివరాణి, శారద, ఏఎన్ఎంలు లక్ష్మీదేవమ్మ, ఆశలు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన పెనుప్రమాదం

భారీ వర్షానికి కూలిపోయిన మట్టి ఇల్లు

ఊర్కొండ, సెప్టెంబర్ 23 : అకాలవర్షానికి మట్టి ఇల్లు కూలిన ఘటన మండలంలోని జకినాలపల్లిలో సోమవారం సాయంత్రం చోటుచేసుకున్నది వివరాల్లోకి వెళితే.. జకినాలపల్లికి చెందిన మహ్మద్‌జిలేఖ, భర్త లేట్ పాషాకు చెందిన మట్టిమిద్దె సోమవారం సాయంత్రం భారీవర్షానికి కూలిపోయింది. ఆ సమయానికి ఇంట్లో ఎవరూ లేకపోవడంతో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. జిలేఖబేగానికి ఇద్దరు కుమారులు సంతానం కాగా చిన్నకుమారుడు చాంద్‌పాషా అనారోగ్యంతో మృతి చెందడు. పుత్రశోకంతో పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆమె తాజాగా ఇల్లు కూలడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తుంది. ప్రభుత్వం అన్నిరకాలుగా తమను ఆదుకోవాలని వేడుకుంటున్నది.

ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వీడండి

- అధికారులకు కలెక్టర్ సంతోశ్ ఆదేశం

కలెక్టరేట్‌లో ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ సంతోశ్

నాగర్కర్నూల్, సెప్టెంబర్ 23 : వివిధ సమస్యలపై ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ బదావత్ సంతోశ్ హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ మాట్లాడుతూ.. దీర్ఘకాలికంగా పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రజావాణికి వచ్చి అర్జీలు అందజేస్తారని, వీటిని ఆయావి భాగాల అధికారులకు వెంటనే పంపి పరిష్కార మార్గాలు చూపాలన్నారు. వివిధశాఖలకు చెందిన సమస్యలపై వచ్చిన ఫిర్యాదు ఆయా శాఖలకు పంపించి పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదుల పరిష్కారానికి ఆయాశాఖల్లో ఉన్నతాధికారి ప్రత్యేకచర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ చిన్న ఓబులేసు, ఏవో చంద్రశేఖర్, సూపరింటెండెంట్లు చంద్రశేఖర్, యూసుఫ్‌అలీ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

చారకొండ, సెప్టెంబర్ 23 : తాసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసీల్దార్ సునీత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో రైతులకు భూ సమస్యలు, ధరణి తదితర సమస్యలుంటే ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే అధికారులకు పంపించి పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీను, హెచ్ఈవో ఎన్టీ షేరీ, వీఎల్‌వో షేక్‌మదర్ పాల్గొన్నారు.

చేపలవేటకు వెళ్లి వ్యక్తి మృతి

పెద్దకొత్తపల్లి, సెప్టెంబర్ 23 : చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన మేరకు మండలంలోని దేదినేనిపల్లికి చెందిన ఉత్తనూర్ లింగస్వామి(32) అనేవ్యక్తి మృతిచెందిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. లింగస్వామి శనివారం ఇంటి నుంచి బర్రెను మేపడానికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో సమీపంలోని వాగులో చేపలు పట్టేందుకు వెళ్లి నీటిలో మునిగి మృతి చెందినట్లు తెలిపారు. ఇంటికి రాక పోవడంతో కుటుంబసభ్యులు వెతకగా సోమవారం వాగులో శవమై కనిపించినట్లు తెలిపారు. మృత దేహాన్ని బయటకు తీసి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఎస్సై సతీశ్ తెలిపారు. మృతుడి భార్య చెన్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డుప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

అమ్రాబాద్, సెప్టెంబర్ 23 : రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన అమ్రాబాద్ మండలంలో సోమవారం చోటుచేసుకున్నది. మండలంలోని వటవర్లపల్లి సమీపంలో హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం జరగడంతో స్థానికులు అంబులెన్స్‌కు సమాచారం అందించగా ఘటనాస్థలికి చేరుకున్న 108సిబ్బంది వారిని పరిశీలించి ప్రథమ చికిత్స అందించారు. ఇందుకు సంబంధించి 108సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ మల్కాజ్‌గిరికి చెందిన రాజు, అర్జున్ హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్తుండగా వారు మద్యం తాగి వాహనం నడపడం ద్వారా ప్రమాదానికి గురయ్యారని వారు తెలిపారు. మెరుగైనచికిత్స కోసం వారిని అంబులెన్స్‌లో అచ్చంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారన్నారు. ఈ ఘటనపై అమ్రాబాద్ పోలీస్‌శాఖ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

లారీ నుంచి మద్యం చోరీ

తిమ్మాజిపేట, సెప్టెంబర్ 23 : మండల కేంద్రంలోని టీజీఎస్‌ఆర్టీసీఎల్ స్టాక్‌పాయింట్ వద్ద నిలిపి ఉన్న లారీలోంచి మద్యం చోరీకి గురైన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. లారీడ్రైవర్, స్థానికుల వివరాల మేరకు స్టాక్‌పాయింట్ మద్యంతో వచ్చిన లారీలోంచి ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఓసీపుల్ బాటిళ్లు 16కాటన్లు చోరీ చేసినట్లు తెలిపారు. లారీ తాడ్‌పాల్ కోసి కాటన్లు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. చోరీకి గురైన మద్యంవిలువ రూ.1.15 లక్షలు ఉంటుందని డ్రైవర్ తెలిపారు. ఈ మేరకు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రహదారులు మూసినవ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

వెల్దండ, సెప్టెంబర్ 23 : గ్రామంలో ఆలయాల వద్దకు, పాఠాలకు వెళ్లకుండా రహదారులకు కంచె వేసిన వ్యక్తిపై తగుచర్యలు తీసుకోవాలని మండలంలోని బర్కుచ్‌పల్లి గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం తాసీల్దార్ కార్తీక్ కుమార్, ఎస్సై కురుమూర్తికి వినతిపత్రం అందజేశారు. 20ఏండ్ల క్రితం గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి అనే వ్యక్తి వద్ద తాము భూమి కొనుగోళ్లు చేశామని, ఇప్పుడు ఆ పొలాలకు వెళ్లేందుకు దారి లేదని కంచె వేశాడని న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో బాలయ్య, కళమ్మ, రామస్వామి, గౌరయ్య, బాల్‌రాం, తిర్పతయ్య, హన్మంతు తదితరులు ఉన్నారు. అదేవిధంగా స్థానిక బస్టాండ్‌లో మరుగుదొడ్లను వినియోగంలోకి తేవాలని బీఆర్ఎస్ యూత్‌మండల అధ్యక్షుడు యాదగిరి ఫిర్యాదు చేయగా, తమ వారసులకు స్థానం కల్పించాలని వీఆర్ఏ వినతి పత్రం అందజేశారు.

ఏడుగురిపై కేసు నమోదు

చారకొండ, సెప్టెంబర్ 23 : మండలంలోని జూపల్లి గ్రామంలో జూదం(అష్టచెమ్మ) ఆట ఆడుతున్న ఏడుగురిపై కేసున మోదుచేసినట్లు ఎస్సై వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. పక్కా సమాచారం మేరకు సోమవారం అష్టచెమ్మ ఆడుతున్న ఏడు గురిని పట్టుకొని వారిపై పిటి కేసు నమోదు చేసి మంగళవారం కల్వకుర్తి కోర్టులో హాజరుపర్చనున్నట్లు ఎస్సై వివరించారు.

భారతీయ కిసాన్‌సంఘ్ కమిటీ ఎన్నిక

బిజినేపల్లి, సెప్టెంబర్ 23 : బిజినేపల్లి భారతీయ కిసాన్ సంఘ్ కమిటీ జిల్లా కార్యదర్శి చంద్రయ్య ఆధ్వర్యంలో మండల కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మధుబాబు, కార్యదర్శిగా ప్రతాపరెడ్డి, ఉపాధ్యక్షులుగా విష్ణువర్ధన్‌రెడ్డి, శరబంధ, సహాయ కార్యదర్శిగా కృష్ణయ్య, సలహా దారులుగా శంకర్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా చంద్రయ్య, మల్లేశ్, నర్సింహ, పీర్యానాయక్, కరుణాకర్, మార్కెండేయ, యాదయ్య తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గిరిజనులను ఆదుకోవాలి

అచ్చంపేట రూరల్, సెప్టెంబర్ 3 : గిరిజనుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఏకలవ్య కార్పొరేషన్ ద్వారా గిరిజనులను ఆదుకోవాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను సోమవారం గిరిజన నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజు కోరారు. పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి అందించారు.

పొట్టిశ్రీరాములు పేరు తొలగింపులో పునరాలోచించాలి

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆర్యవైశ్యులు

నాగర్కర్నూల్, సెప్టెంబర్ 23 : ఆంధ్ర రాష్ట్ర ఆవతరణకోసం ప్రాణత్యాగం చేయడంతో పాటు దేశ స్వాతంత్ర్య పోరాటంలో తనదైన పాత్ర పోషించి తెలుగు భాషాభిమానుల అభిమానం చూరగొన్న పొట్టి శ్రీరాములు పేరును తెలుగు విశ్వవిద్యాలయం నుంచి తొలగించడం బాధాకరమన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేసి యూనివర్సిటీకి శ్రీరాములు పేరును ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆదేశాల మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్యాకమిటీ చైర్మన్ శ్యాంసుందర్, సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చురామకృష్ణల ఆధ్వర్యంలో కలెక్టర్ బదావత్ సంతోశ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు చంద్రకుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి రమేశ్, కోశాధికారి శివ, జగదీశ్వర్, అదనపు ప్రధానకార్యదర్శి శ్రీధర్, రవికుమార్, నాయకులు హరిబాబు, గోవర్ధన్, రాధాకృష్ణ, ప్రసాద్, శేఖర్, మధుమోహన్, నారాయణ, మల్లేశ్ వెంకటేశ్వర్లు, కిషన్, ఆంజనేయులు, సురేశ్, రమణ, చిదంబరం, పరమేష్, కొండూరు కృష్ణయ్య, కిశోర్, శ్యాంసుందర్, రమేశ్, ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చారకొండలో..

చారకొండ, సెప్టెంబర్ 23 : తెలుగు విశ్వవిద్యాలయానికి ఉన్న పొట్టి శ్రీరాములు పేరును తొలగించి సురవరం ప్రతాపరెడ్డి పేరు మార్చడం తగదని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం తాసీల్దార్ సునీతకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అంజయ్య, రమేశ్, శ్రీను, నర్సింహ, అశోక్, రాజు, పరమేశ్, పాండు, వెంకటయ్య, కరుణాకర్, రవి పాల్గొన్నారు.

నూతన కార్మిక చట్టాలను రద్దుచేయాలి

నాగర్కర్నూల్‌లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఆర్టీసీ కార్మికులు

అచ్చంపేట రూరల్, సెప్టెంబర్ 23 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలుచేస్తున్న నూతన కార్మికచట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయమే స్థానిక డిపో ఎదుట ఆర్టీసీ కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కేంద్రం అమలుచేస్తున్న నాలుగు చట్టాల వల్ల కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా పోతుందని కార్మికులు యాజమాన్యాలపై ఆధారపడి ఉండే విధంగా రూపొందించారని కార్మికులకు తీవ్ర నష్టం జరగనుందని ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో కార్యదర్శి పర్వతాలు పేర్కొన్నారు. చట్టాలను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వెంకటయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల నిరసన

నాగర్కర్నూల్, సెప్టెంబర్ 23 : కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులు హరించే విధంగా కష్టపడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో కొత్తగా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడానికి నిరసిస్తూ సోమవారం ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి డిపో ఎదుట నిరసన తెలిపారు. పనిగంటలు 8 నుంచి 12 గంటలకు పెంచడం, కార్మికులకు తమ సమస్యలు చెప్పుకునేందుకు, అడిగే హక్కులు లేకుండా చేయడం, సమ్మె నోటీసు కాలాన్ని 15 రోజుల నుంచి రద్దు చేసి 60 రోజులకు పెంచడం, కార్మికులకు వర్తించనున్న పీఎఫ్ గ్రాటివిటీ అన్ని బెనిఫిట్లను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లు ఆమోదించే విధంగా సన్నాహం చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో అధ్యక్షుడు చింతలయ్య, కార్యదర్శి వెంకటేశ్వర్లు, నంది, బాబూమియా, అర్జున్, చెన్నయ్య, ఎంపీ రెడ్డి, డీవీనాయక్, లక్ష్మణ్, ఏవీ వర్ధన్, సుమలత, నర్మద, కృష్ణవేణి, జయమ్మ, వాణి తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట ఆర్టీసీ డిపో ఎదుట నిరసన తెలుపుతున్న ఆర్టీసీ కార్మికులు

అచ్చంపేటలో భారీ వర్షం

అచ్చంపేట టౌన్, సెప్టెంబర్ 23 : అచ్చంపేట పట్టణంలో సోమవారం మధ్యాహ్నం అదేవిధంగా సాయంత్రం దాదాపు గంటపాటు ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది. దీంతో పట్టణ ప్రధాన రహదారులు జలమయం కావడంతో రోడ్లు వాగులుగా తలపిస్తున్నాయి. వాహనదారులకు, పాదచారులకు రోడ్డు ఇబ్బందికరంగా మారింది. సాయంత్రం వేళ వర్షం కావడంతో పట్టణవాసులు తమ అవసరాల నిమిత్తం బయటికి రాలేని పరిస్థితి ఏర్పడి ఇబ్బందులకు గురయ్యారు.

వర్షం కారణంగా రోడ్డుపై పారుతున్న వర్షపు నీరు

ఉపాధ్యాయవృత్తి గౌరవప్రదమైనది

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

నాగర్కర్నూల్, సెప్టెంబర్ 23 : ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రదమైనదని లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ అన్నారు. ఆదివారం రాత్రి క్లబ్ అధ్యక్షుడు దొడ్ల రాధారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ఓ హోటల్‌లో సన్మానించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని క్లబ్‌సభ్యులుగా ఉన్న ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతి మనిషి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసేది ఉపాధ్యాయులేనని, చదువే కాకుండా సంస్కారం, విద్యార్థి సామర్థ్యాలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు పాత్ర కీలక మైనదన్నారు. విద్యార్థిని అన్ని రంగాల్లో తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలక మైనదన్నారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులైన ఉపాధ్యాయులు రాజయ్య, రాఘవేందర్, కోదండరాములు, వెంకట్రాములు, శ్రీనివాసులు, శంకర్, ప్రేమ్‌కుమార్ రెడ్డి, భాగ్యల క్ష్మి, చంద్రశేఖర్ రెడ్డి, జోన్ చైర్మన్ శివ, శ్రీనివాసులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాగర్కర్నూల్, జడ్చర్ల, అచ్చంపేట ప్రాంతాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో క్లబ్ అధ్యక్షుడు రాధారెడ్డి, తెప్ప శ్రీను, కార్యదర్శి లక్ష్మి, కోశాధికారి నాగరాణి, క్లబ్ మాజీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఈశ్వర్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, లక్ష్మీనర్సింహా గౌడ్, రామకృష్ణారెడ్డి, అమ్ముహైదర్ రెడ్డి, ఇందుమతి పాల్గొన్నారు.

లడ్డూప్రసాదాన్ని కల్తీచేసిన వారిని శిక్షించాలి

వెల్దండ, సెప్టెంబర్ 23 : టీటీడీ లడ్డూ ప్రసాదాలను కల్తీకి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని బీజేపీ మండల అధ్యక్షుడు యాదగిరి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తాసీల్దార్ కార్తీక్ కుమార్, ఎస్సై కురుమూర్తికి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో శ్రీధర్, విష్ణుగౌడ్, రమేశ్, రామకృష్ణ, గెల్వయ్య, పాండుచారి, దశరథం, పాండు, దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

అనురాధను సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

అయ్యప్పఆలయ స్లాబ్ నిర్మాణం ప్రారంభం

అచ్చంపేట టౌన్, సెప్టెంబర్ 23 : అచ్చంపేట పట్టణంలో చెక్‌పోస్టు వద్ద శ్రీశైలం ప్రధాన రహదారి పక్కన ప్రతిష్టాత్మకంగా నిర్మించే అయ్యప్ప ఆలయాన్ని గతకొన్ని నెలల కిందట నిర్మాణం ప్రారంభించారు. సోమవారం స్లాబ్‌నిర్మాణానికి సీబీఎం చైర్‌పర్సన్, జెడ్పీటీసీ అనురాధ కొబ్బరికాయకొట్టి ప్రారంభించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆమెకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు మహేశ్‌చారి, రాజశేఖర్, రవీందర్, బాలలక్ష్మయ్య, కౌన్సిలర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ప్రిన్సిపాల్‌కు సన్మానం

అచ్చంపేట టౌన్, సెప్టెంబర్ 23 : అచ్చంపేట పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్యను సోమవారం జిల్లా స్పోరోస్ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా విస్డం లీగ్ రాష్ట్ర అధ్యక్షుడు మల్లయ్య మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ 155వ జయంతి ఉత్సవాలను ఈ నెల 24 నుంచి జిల్లావ్యాప్తంగా వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని, గురుకుల పాఠశాల నుంచి పెద్దఎత్తున విద్యార్థులు పాల్గొనేలా చూడాలని ప్రిన్సిపాల్‌కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా స్పోరోస్ ప్రధానకార్యదర్శి శివశంకర్, జాయింట్ సెక్రటరీ రాము, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో బియ్యం పంపిణీ చేయాలి

లింగాల, సెప్టెంబర్ 23 : రేషన్‌షాపు డీలర్లు అక్రమాలకు తావు లేకుండా సకాలంలో రేషన్‌బియ్యం పంపిణీ చేయాలని తాసీల్దార్ పాండునాయక్ అన్నారు. సోమవారం తాసీల్దార్ కార్యాలయంలో మండలస్థాయి డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ.. లబ్ధిదారులకు ఇబ్బందులు కల్గించకుండా డీలర్లు సమయానుకులంగా దుకాణాలు తెరిచి ఉంచాలన్నారు. ప్రతినెలా లబ్ధిదారులకు నిర్వహించిన కోటాలో ఉచితబియ్యాన్ని ఎప్పటికప్పుడు పంపిణీ చేయాలని ఆదేశించారు. డీలర్లు అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ పట్టాభి, ఆర్ఐ అనిల్‌కుమార్, తిరుపతమ్మ, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పత్రాల పంపిణీ

బల్మూర్, సెప్టెంబర్ 23 : మండలంలోని పోలేపల్లి గ్రామంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదేశాల మేరకు రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ రూ.500 పత్రాలను పంపిణీ చేయడం జరిగిందని గ్రామస్తులు దశరథ్, తిరుపతయ్య, వెంకటయ్య, రామేశ్వర్‌రావు, సోమవారం తెలిపారు. ప్రతి కుటుంబానికి రూ.500కే గ్యాస్ ప్రభుత్వం అందించడం జరుగుతుందని వారు సూచించారు.

పనులకు బిల్లులు మంజూరు చేయాలి

బల్మూర్, సెప్టెంబర్ 23 : గత ప్రభుత్వ హయాంలో వేసిన సీసీరోడ్లకు నేటి వరకు బిల్లులు రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సోమవారం మాజీసర్పంచులు, పనులు చేసిన వ్యక్తులు వాపోయారు. గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనులు చేశామని వారు సూచించారు. నాటి పనులకు అప్పులు తెచ్చి పనులను చేస్తే, వాటికి సంబంధించిన అప్పుల వారు ఇండ్లచుట్టూ తిరగడంతో, ఉన్న గౌరవం పూర్తిగా పోతుందన్నారు. త్వరగా బిల్లులు ఆత్మ హత్యలే శరణ్యం అంటున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కల్వకుర్తి రూరల్, సెప్టెంబర్ 23 : మండలంలోని పంజుగుల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ఎల్లమ్మ కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెంకటేశ్ ఆర్థికసాయం అందజేశారు. సోమవారం ఎల్లమ్మ కుటుంబ